**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869

**రాజధాని వార్తలు**

**RAJADHANI VARTALU**

For advertisements Call @ 9985253306 9440662699

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 129, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 బుధవారం, 25-10-2023

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# మైనర్లపై నిఘా కరువు?



గుంటూరు జిల్లా మంగళగిరి:

- సైరన్ తో ద్వీ చక్ర వాహనాలు?
- మరి కొందరు అయితే ముగ్గురు, అవకాశం ఉంటే నలుగురు బైక్ పై నిత్యం కనిపిస్తున్న పర్వవిక్షేక్షించే నాథుడేక్కడ?
- వారి ప్రాణాలతో పాటు అందరి ప్రాణాలకు సైతం భద్రత కరువు
- వాహానాలను రహాదారిపై వంపుసొంపులతో విన్యాసాలు
- లైసెన్స్ ఉండదు, హెల్మెట్ ఉండదు, అంతా వారిష్టం
- పత్రాలు సైతం లేని వాహానాలు మరికొన్ని. ప్రమాదం జరిగిన తరువాత కంటే
- ముందే మెలుకోవాలని కొందరు వాహానఛోదకులు, తల్లిదండ్రుల డిమాండ్
- మైనర్లకు వాహానాలు.... ప్రమాదంలో ప్రజలు
- చిన్నారులకు చిన్న పనుల పేరుతో వాహానాలను ఇచ్చి ప్రమాదం జరిగితే తప్పు మరోకరిపై నిందవేయటం కొందరికి పరిపాటిగా మారింది
- మైనర్లపై నిఘా కొరవడటంతో యథేచ్చగా జాతీయ రహాదారులపై కూడా ప్రయాణం చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువు!!
- మైనర్లకు వాహానాలు ఇచ్చినంత సేపు సంతోషమే కాని ఆ పిల్లాడికి జరగరానిది ఏదైనా జరిగితే అప్పుడు ఏవరిపై నిందవేస్తారో.!
- కొందరైతే ఏకంగా సైరన్ మొతతో స్వైరవిహారం చేయటం మరో కోసమేరుపు
- ఒకే వాహానంపై ముగ్గురు, కదిరితే నలుగురు అది లింగ విభేదాలు లేకుండా నిత్యం కనిపిస్తున్న పర్వవిక్షేక్షించే వారేక్కడో?
- వారి కుటుంబ సభ్యులు వారితో చేయించుకునే పనికి వారిని పంపుతు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా చేస్తున్న కనిపించని ఆ అధికారులు
- తమకు ఇబ్బంది, పని పడినప్పుడు మాత్రమే తనిఖీలు
- ప్రాణాలతో చెలగాటం అడే వారిపై నిఘా ఎక్కడ అంటు నిత్యం వాహానఛోదకులు వాపోతున్నారు
- క్రమశిక్షణ చెప్పాల్సిన తల్లిదండ్రులే వాహానాలు ఇచ్చి ఇంట్లో పనిమీద, లేద మరేదైనా కారణాలతోనైన పంపే వారి పరిస్థితి ఏంటో?
- వాహానాలకు సైతం లేని వాహనలతో చిన్నారులను పనుల పై పంపిన తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే మరేవ్వరు ఇలాంటి పనులు చేయరు
- ప్రతి చోట ఉన్న పోలీసుల ఉదాసీనత, నిర్లక్ష్యం, వంతపాడే వారి అండదండలతో మరిన్ని ఇబ్బందులు
- తమ పిల్లల వలన ఇతరులను బాధపెట్టి తల్లిదండ్రులు, పోలీస్ శాఖ, ఆర్టీఓ శాఖ ఎక్కడ నిఘా ఎక్కడ అని ప్రశ్నిస్తున్న ప్రజలు




# నవ్యాంధ్రలో తొలి రికార్డు వైయస్ జగన్‌దే

- **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలైన వెంటనే రెండుసార్లు ముఖ్యమంత్రులైన నేతలు నీలం సంజీవరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, ఎన్.టి.రామారావు, వైఎస్ రాజశేఖరరెడ్డి**
- **నవ్యాంధ్రలో వైయస్ జగన్ పేరు మీద నమోదుకానున్న ఇలాంటి తొలి రికార్డు!**
- **వైయస్ఆర్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ప్రత్యేక కథనం**



**అమరావతి:** నెలా పది రోజుల్లో తెలంగాణ మూడో అసెంబ్లీ ఎన్నికలు, మరో ఏడు నెలల్లో ఏపీ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నికలైన వెంటనే ఎంత మంది రెండేసిసార్లు లేదా మూడుసార్లు ముఖ్యమంత్రి పదవి చేపట్టారనే అంశంపై రాజకీయ, ఎన్నికల విశ్లేషకులు ఇప్పుడు చర్చిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో (1956-2014) శాసనసభ ఎన్నికలు జరిగిన వెంటనే ముఖ్యమంత్రి పదవిని రెండుసార్లు చేపట్టిన నేతలు నలుగురే ఉన్నారు. విశాల తెలుగు రాష్ట్రం అవతరించిన ఏడాదిలోపే జరిగిన 1957 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించాక రెండోసారి సీఎంగా ప్రమాణం చేసిన తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు రెండుసార్లూ పూర్తి కాలం పదవిలో కొనసాగలేకపోయారు, కాని దామోదరం సంజీవయ్య గారు సీఎం పదవిలో ఉండగా జరిగిన 1962 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాల వల్ల నీలం సంజీవరెడ్డి ఏపీ ముఖ్యమంత్రిగా చేజిక్కించుకున్నారు. ఇలా అయన ఎన్నికల తర్వాత రెండుసార్లు సీఎం అయిన నేతల్లో మొదటి వ్యక్తిగా చరిత్రకెక్కారు. నాటి కాంగ్రెస్ సీఎంలలో అత్యధికంగా ఏడున్నరేళ్లకు పైగా పదవిలో ఉన్న కాసు బ్రహ్మానందరెడ్డి గారు 1967 అసెంబ్లీ ఎన్నికల తర్వాత రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు. కాని, 1972 అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల ముందు 1971 సెప్టెంబర్ 30న రాజీనామా చేయడంతో అసెంబ్లీ ఎలక్షన్ల తర్వాత రెండుసార్లు సీఎం అయిన నేతగా చరిత్రకెక్కే అవకాశం కోల్పోయారు. 1978 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో నాటి పీసీసీ అధ్యక్షుడు మర్రి చెన్నారెడ్డి గారు తొలిసారి సీఎం అయ్యారు గాని రెండున్నరేళ్లకే 1980 అక్టోబర్ 11న రాజీనామా చేశారు. అయితే దాదాపు పదేళ్ల తర్వాత పీసీసీ అధ్యక్ష పదవి మరోసారి చేపట్టిన చెన్నారెడ్డి 1989 డిసెంబర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారు. రెండోసారి సీఎం పదవిలో కొనసాగింది కేవలం ఏడాది రెండు వారాలే.

ఉమ్మడి ఏపీలో మూడు అసెంబ్లీ ఎన్నికలయ్యాక సీఎం అయిన ఏకైక నేత ఎన్టీఆర్

ఇక తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే-ఈ పార్టీ స్థాపకుడు ఎన్.టి.రామారావు గారు 1983 ఆరంభంలో జరిగిన ఏపీ ఏడో శాసనసభ ఎన్నికల్లో తన పార్టీ విజయం సాధించాక తొలిసారి ఆ ఏడాది జనవరి 9న ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. 1984 ఆగస్ట్-సెప్టెంబర్ మధ్యకాలంలో టీడీపీ అంతర్గత సంక్షోభం కారణంగా ఎన్టీఆర్ సీఎం పదవి నుంచి బర్తరఫ్ కావడం, నెల రోజులకే మళ్లీ దాన్ని దక్కించుకోవడం వెంటవెంటనే జరిగిపోయాయి. ఎన్టీఆర్ అప్పటి అసెంబ్లీని మూడేళ్ల ముందే 1984 చివర్లో రద్దుచేయించి 1985 మార్చిలో జరిపించిన ఏపీ తొలి మధ్యంతర ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. దీంతో రామారావు వరుసగా రెండోసారి అసెంబ్లీ ఎన్నికల తర్వాత సీఎం అయ్యారు. 1994 డిసెంబర్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ గెలిచాక ఎన్టీఆర్ -ఎన్నికలైన వెంటనే మూడుపార్లు ముఖ్యమంత్రి అయిన నేతగా కొత్త రికార్డు సృష్టించారు. ఒక ప్రాంతీయ పార్టీ అధ్యక్షుడు కావడంతో సుదీర్ఘకాలం ఏపీని పాలించిన కాంగ్రెస్ నేతలకు సైతం దక్కని గొప్ప అవకాశం ఎన్టీఆర్ చేతికి చిక్కింది. ఎన్టీఆర్ తర్వాత ఎన్నికలయ్యాక రెండుసార్లు అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసే అవకాశం జననేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గారికి లభించింది. కొత్త శతాబ్దం, మిలేనియంలో జరిగిన 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో మే 14న ఆయన తొలిసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. ఉమ్మడి ఏపీ చరిత్రలో తొలిసారి పూర్తి పదవీకాలం (ఐదు సంవత్సరాల ఆరు రోజులు) ముఖ్యమంత్రిగా ఉన్న నేతగా వైఎస్‌ది ఎవరూ చెరిపివేయలేని రికార్డు. అంతేగాక, ఐదేళ్లు సీఎంగా పనిచేశాక జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంతో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం కూడా వైఎస్ గారిదే రికార్డు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంతో రాజశేఖరరెడ్డి గారు మే 20న రెండోసారి సీఎం పదవి చేపట్టారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సీఎం ఎన్.చంద్రబాబు నాయుడు అప్పటి అసెంబ్లీ ఎన్నికలయ్యాక అవతరించిన నవ్యాంధ్ర ప్రదేశ్ మొదటి సీఎం అయ్యారు. కాని 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయంతో రెండోసారి ఎన్నికల తర్వాత మరోసారి పదవి దక్కించుకోలేకపోయారు. ఆ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించాక సీఎం అయిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి 2024 ఎన్నికల తర్వాత కూడా రెండోసారి ముఖ్యమంత్రి పదవి చేపడతారనడంలో ఎలాంటి సందేహం లేదు.

rajadhanivartalu.com



రాజధాని వార్తలు

## చెడుపై మంచిని సాధిద్దాం

## తెలుగు వారందరికీ విజయదశమి శుభాకాంక్షలు...

చెడుపై సాధించిన మంచికి విజయదశమి పండుగను జరుపుకోవడం మన దేశం లో జరుపుకింతున్నాం. ఈ ప్రపంచంలో కిచెన్ కార్నర్ నుండి, చిన్న ప్రభుత్వ కార్యాలయం వరకు, చిన్న ప్రైవేట్ కార్పోరేట్ కార్యాలయం వరకు, మనం నివసించే ప్రపంచం లో ప్రతి మూల మూలల్లో అనేకమంది చెడు పనులను చేస్తున్నారు. ఇంకా ఇజ్రాయెల్, పాలస్తీనా , అనేక దేశాలలో వారి వారి ఉనికి కోసం లేదా ఆర్థిక ప్రయోజనాల కోసం చెడుగా పనులను చేస్తున్నారు, ప్రోత్సాహిస్తున్నారు. లాభా పేక్ష, లేదా ఇతరుల భూభాగాన్ని ఆక్రమించడం లాంటి దుశ్చర్యలు ప్రభుత్వాల సహాయంతో చేయటం పరిపాటి అయింది. ఈ దుష్ట శక్తులపై విజయం సాధించడానికి చాలా ఓపిక, సమయం, ఆర్థిక, ఇంకా మానవ వనరుల తో ప్రతిస్పందించి తమ హక్కుల కొరకు ప్రొడటం అత్యవసరం. సూటిగా చెప్పాలంటే మీరు మీ మీ స్వంత మత గ్రంథాల నుండి నేర్చుకున్న వాటిని మీరు ఆచరిస్తే, ఎటువంటి చెడు ఉండబోదు, దురాలోచన చేయరు. మీ మీ మాట గ్రంధాలను లోతుగా చదివి, ఆలోచించడం, విశ్వసించడం చేస్తే సహచరులతో శాంతి సాధించటం శులభతరం. చేడు ఆలోచనలతో ముందుకుకెళ్ళడం అసాధ్యం.

ఏది చెడు లేదా ఏది మంచిదో తెలుసుకోవడానికి మీరు మీ మతపరమైన పుస్తక పతనంతో, లేక మీ మాత సాహిత్యంలో నిపుణుడిగా ఉండవలసిన అవసరం లేదు. మీరు మీ మతాల పవిత్ర పుస్తకాలలో ఏమి చెప్పబడిందో , ఏమి వ్రాయబడిందో ఆచరించవలసి ఉంటుంది. యుద్ధం-శాంతి యొక్క ఈ పరీక్షా సమయాలలో విజయదశమి పండుగ సందేశం తెలుసుకోవటం ఆచరించటం సరైనదే. చెడును నిర్మూలించడం మంచిదే. చెడు యుద్ధ తంత్రాలను తిప్పిగొట్టగలం. తద్వారా మంచి సమాజాన్ని తయారు చేయగలం. ఈ విజయదశమి పండుగ తో చెడుపై గెలవడానికి ప్రజలు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

### పవన్ కళ్యాణ్ ను కలిసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు కంకణాల శంకర్

మంగళగిరి- జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు కంకణాల శంకర్ ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను కలిశారు. శనివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కంకణాల శంకర్ జనసేనానిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తాను పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన అభివృద్ధికి చేస్తున్న కృషిని పవన్ కళ్యాణ్ కు వివరించారు.

పార్టీలో సభ్యత్వాలను చేర్పించడం ప్రజా సమస్యలపై పార్టీ తరఫున చేసిన పోరాటాలను, సేవా కార్యక్రమాలను పవన్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు కంకణాల తెలిపారు. మీ శ్రమకు తగిన ప్రాధాన్యత కలిగిన పదవిని కేటాయిస్తానని జనసేనాని భరోసా ఇచ్చినట్లు కంకణాల శంకర్ తెలిపారు.

### ఎకో పార్క్ నిర్వహణ కు చార్జీలు మినహాయించాలని అడగటం సరికాదు

కనీస రుసుము 10 రూపాయలు చెల్లించాలంటే ఇంత రాద్ధాంతమా?

మంగళగిరి- మంగళగిరిలో కాలుష్య రహిత వాతావరణంలో ఎకో పార్క్, హిల్ ట్రిక్కింగ్ సదుపాయాలను అందుబాటులోకి తెచ్చారు. వాకింగ్ చేసుకునే వారికి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అనుకునే వారికి ఇంతకు మించిన అవకాశం మరెక్కడ దొరకదని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ వాకర్స్ కు పది రూపాయలు మినిమం ఛార్జీలను ప్రవేశ పెట్టింది. దీనివలన పార్క్ నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా చేసేందుకు వీలుంటుంది. జిల్లాలోని పలు పార్కుల్లో సరైన వసతులు లేకపోయినప్పటికీ చార్జీలు విధిస్తున్నారు. పచ్చటి కొండల నడుమ ఆహ్లాదకర వాతావరణంలో వాకింగ్ చేసుకునేందుకు అటవీ శాఖ చక్కటి సదుపాయం కల్పిస్తే పది రూపాయలు చెల్లించటానికి ఇంత రాద్ధాంతం ఎందుకు?

ఒక టి త్రాగితే 15 రూపాయలు ఖర్చు చేస్తున్నప్పుడు ఇదే సమయంలో మినిమం రుసుము చెల్లించటానికి ఇంత పోరాటం చేయాలా పోనీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఏమైనా నిరుపేదలా టూర్స్ వంటి వాటికి వెళ్లే సమయంలో వేల రూపాయలు ఖర్చు పెట్టడం లేదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పార్క్ అభివృద్ధికి సహకరించాలి కానీ చార్జీలు ఎత్తివేయాలి అనటం ముమ్మాటికీ సమంజసం కాదని పలువురు ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. ఇప్పటికైనా చార్జీలు తీసివేయాలని చేసే పోరాటం నిలిపివేసి,ఎకో పార్కు అభివృద్ధికి సహకరించాలని పుర ప్రజలు కోరుతున్నారు.





## Rythu Bharosa Kendram (RBK) - Does it really deserve awards ? - Part 1 Special...

RBK is supposed to be one stop solution to farmers of AP and administration created an impression that it's the only solution for agri issues of not only AP but also national and international farmer issues.

I visited few RBKs, studied their functioning, made analysis and presenting the facts. Let us begin with agri produce purchase by RBKs, which is burning issue as on date.

Jowar, Maize are major rabi crops in Krishna delta and turmeric is major commercial annual crop. Jowar market rate is higher than MSP hence RBK intervention is not required. Turmeric and maize msp is much lower, hence procurement announcement was made. RBKs completely went back on turmeric procurement and no one to bother about farmers hue and cry. Public representatives are busy with land, sand, soil and farmers are their last priority.



Maize procurement is initiated, but moving in snail phase. The targeted procurement is fixed as just 3% of production ( 0.085 LMT out of 2.14 LMT) in Guntur dist, even this small target is not fulfilled by our international fame RBKs. Even these insignificant operations are not being handled properly as there are shortage of funnies, stickers, delayed logistics etc.

Beginning of crop cycle ecrop registration is done, after crop cycle farmers are asked to register again with RBK about crop availability for sale. Even when MSP is more than 30% of market price , the crop available for sale registrations are less than 10% of ecrop registrations and again less than 10% registrations conversion to real sale is the indication of the hurdles farmers face at every level to sell their produce at MSP. By spending thousands of crores to establish these type of facilities to help farmers are seldom useful to them.

Please see the picture enclosed. This farmer got online info about sale of produce on 08.05.23 and till date his turn did not come. It is the flight of many farmers.

Market interventions, if done with proper planning, will act as catalyst to sustain the markets. Just buying less than 3% produce, that too in bits and pieces with out planning, will help only few vested interest people.

Any farmer centric intervention with overdose of bureaucratic flair and missing sociopolitical dynamics will end up with failures only.

Hon'ble CM is under impression that these are functioning smoothly and over benefiting farmers. Administration has to be grounded, understand the field realities and it's high time to do midterm corrections, before aiming at one more award.

Certainly on market intervention count, RBKs do not deserve any award.

-BBC*

### ప్రభుత్వ లాంఛనాలతో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ అంత్యక్రియలు



మంగళగిరి: గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆకస్మికంగా మృతి చెందిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ప్రత్తిపాటి శేషగిరిరావు (61) మృతదేహానికి కార్పొరేషన్ పరిధి నిడమర్రులో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

పల్నాడు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ వైద్యశాల లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతదేహాన్ని నిడమర్రు కు తరలించి ప్రభుత్వ లాంఛనాలతో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. పల్నాడు డీఎస్పీ చిన్ని కృష్ణ, మంగళగిరి రూరల్ సీఐ భూషణం, ఎస్ఐ క్రాంతి కిరణ్ లతో పాటు పలువురు పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఇసుక టిప్పర్ పట్టివేత

మంగళగిరి: అక్రమంగా తరలిస్తున్న ఓ ఇసుక టిప్పర్ ను ఎస్ ఈ బీ అధికారులు పట్టుకున్నారు. మంగళగిరి రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల మేరకు... తుళ్లూరు మండలం వెంకటపాలెం నుంచి మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధి కురగల్లు మీదుగా అక్రమంగా టిప్పర్ లో ఇసుక తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్ ఈ బీ సిబ్బంది అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను సీజ్ చేసి మంగళగిరి రూరల్ పోలీసులకు అప్పగించగా ఎస్ఐ క్రాంతి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆస్తులపై సీబీఐ విచారణకు సిద్ధమా ? మంత్రి సవాల్



- మీ బాబు మంచోడే అయితే.. ఆస్తులపై సీబీఐ విచారణకు సిద్ధమా ? మంత్రి జోగి రమేష్ సవాల్
- అధికారంలో ఉంటే క్యాష్..ఆ తర్వాత క్వాష్:ఇదీ టీడీపీ తీరు
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రెస్‌మీట్:
- పెత్తందారీవర్గాల ప్రతినిధి చంద్రబాబు
- బాబు నాయకుడు కాదు.. టీడీపీ వ్యాపార సంస్థకు సీఈవో
- గ్యారంటీ లేని చవటలు.. ప్రజల భవిష్యత్తు గ్యారంటీ ఇస్తారా?
- హైదరాబాద్ వాసులకు ఆంధ్రలో పెత్తనమేంటి..?
- వచ్చే 20 ఏళ్లూ జగన్ గారే సీఎం.
- ఇది ప్రజల హృదయాల్లో లిఖించిన శిలాశాసనం.
- మంత్రి జోగి రమేశ్ వెల్లడి

**తాడేపల్లి: గ్యారంటీ లేని చవటలు వీళ్ళు**

రాజకీయాల్లో గ్యారంటీ లేని ఎల్లో బ్యాచ్.. ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తామంటూ మాట్లాడుతున్న మాటలు కోటలు దాటుతున్నాయి. వీళ్ళ రాజకీయ భవిష్యత్తుకే గ్యారంటీ లేదు. వీళ్ళు ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తామంటే నవ్వుకుంటున్నారు. వీరంతా మీటింగులు పెట్టుకుని, పనిగట్టుకుని ప్రభుత్వంపై విషం కక్కే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో చేతగాని చవట సన్నాసులు ఈరోజు ఆ పార్టీ మీటింగ్ లో నోటికొచ్చినట్లు మాట్లాడారు. చంద్రబాబు కొడుకు లోకేశ్ మాట్లాడుతూ.. వాళ్ల నాన్న చాలా మంచోడని, మహానుభావుడని ఏ తప్పూ చేయలేదని అంటున్నాడు. నోట్లో వేలుపెడితే కొరకడం కూడా చేతగాదంట. మీ నాన్న చంద్రబాబు నోట్లో వేలు పెడితే కొరకడేమో గానీ.. పిల్లనిచ్చి అక్కున జేర్చుకున్న మామను వెన్నుపోటు పొడిచి అధికారాన్ని లాక్కునే సిద్ధహస్తుడు. రాజకీయాల్లో 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకుంటూ.. కుట్రలు, కుతంత్రాలకు పుట్టినిల్లుగా టీడీపీని నడుపుతున్న దుర్మార్గుడు చంద్రబాబు.

**టీడీపీ వ్యాపారసంస్థకు సీఈవో బాబు**

లోకేశ్ ఢిల్లీకి వెళ్లి మా నాన్న రూ.17 లక్షల కోట్లు బడ్జెట్‌ను ప్రవేశపెడితే, స్కిల్ స్కాంలో రూ.27 కోట్లు కొట్టేశాడని చెబితే.. ఎవరూ నమ్మడంలేదని గొప్పగా పలికాడు. నిజమే.. మీ నాన్న కేవలం రూ.27 కోట్లు దోచేశాడంటే ఎవరూ నమ్మరు గాక నమ్మరు. స్కిల్ స్కాంలో మీ నాన్న చంద్రబాబు దోచేసింది రూ. 27 కోట్లు కాదు, రూ. 371 కోట్లు. రూ. 3 వేల కోట్లు వస్తాయని చూపించి.. రూ. 371 కోట్లు తెలివిగా కొట్టేసిన దొంగ చంద్రబాబు. ఇక మీరు చెబుతున్నట్టుగా, మీ హయాంలో 17 లక్షల కోట్లు బడ్జెట్ పెడితే.. అందులో కనీసంగా 10 శాతం కొట్టేయగల సిద్ధహస్తుడు, అవినీతిలో చేయి తిరిగిన చక్రవర్తి మీ తండ్రి చంద్రబాబు అని దేశం మొత్తం తెలుసు. అంటే, కనీసంగా రూ.2 లక్ష కోట్లు కొట్టేసిన ఘనాపాటి చంద్రబాబు. మీ నాన్న చేసింది రాజకీయం కాదు. రాజకీయాన్ని అడ్డుపెట్టుకుని చేసిందంతా వ్యాపారమే కదా. టీడీపీ అనే ఒక వ్యాపార సంస్థకు చంద్రబాబు సీఈవోగా పనిచేశాడు తప్పితే.. ఏనాడూ నాయకుడుగా పనిచేయలేదు.

**మీ ఆస్తులపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా?**

చంద్రబాబు, లోకేశ్ గజదొంగల ముఠాకు నాయకులు. వీళ్ల మీద వచ్చిన అవినీతి ఆరోపణలపై, వీళ్ల ఆస్తులపై సీబీఐ ఎంక్వైరీ కోరే దమ్మూధైర్యం ఉందా..? అని సవాల్ చేస్తున్నాను. అధికారంలో ఉన్నన్నాళ్లూ దోచుకోవడం, దాచుకోవడమే వీరు నేర్చిన విద్య. ఇప్పుడు ఆ అక్రమాల బాగోతం అంతా బయటకు తీస్తున్నారనే దుగ్ధతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై, ప్రభుత్వంపై కుట్రలతో విషప్రచారం చేయడమే వీరు పనిగా పెట్టుకున్నారు.

**పెత్తందారులకు ప్రతినిధి బాబు**

చంద్రబాబు అరెస్టు, జైలుపై ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లో ఎక్కడైనా స్పందన కనిపించిందా..?. చంద్రబాబును అరెస్టు చేసి, నంద్యాల నుంచి రాజమండ్రి వరకు కారులో తీసుకెళ్తే ఆయా వర్గాల నుంచి ఏ ఒక్కరైనా ముందుకొచ్చి మీకు మద్దతు చూపించలేదేం..? అంటే, చంద్రబాబు అందరివాడు కాదు- "మా ఒక్కరి వాడే" అన్నది చెప్పకనే చెప్పారు. బాబు కోసం అక్కడక్కడా ధర్నాలు, రాస్తారోకోలు చేసింది కూడా ఆయన సొంత సామాజికవర్గం వాళ్లే కదా..? హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, బెంగళూరులో, ఆయా దేశాల్లో చంద్రబాబు సొంత సామాజికవర్గానికి చెందిన వారు మాత్రమే నిరసనలు చేశారు గానీ.. ఆంధ్రాలో ఏ ఇతర సామాజికవర్గాల వారు రోడ్డుమీదకొచ్చి మద్దతు తెలపలేదు. చంద్రబాబుకు మద్దతుగా నిలబడింది వారికి సంబంధించిన పెత్తందారీ, పెట్టుబడిదారీ వర్గాలే మినహా ఈ రాష్ట్రంలో ఎక్కడా ప్రజల నుంచి సానుభూతి కనిపించలేదు. ఇది అందరి కళ్లకు కనిపించిన వాస్తవం.

**అధికారంలో ఉంటే క్యాష్.. ఆ తర్వాత క్వాష్**

చంద్రబాబు, ఆయన ఉత్తపుత్రుడు, దత్తపుత్రుడిది ఒకటే బాణీ.. ఒకటే మాట. అధికారంలో ఉన్నన్నాళ్లూ క్యాష్ పిటీషన్‌లంటూ అందినకాడికి దోచుకుంటారు. అధికారం పోయాక, అవినీతిశాఖకు చిక్కి కేసుల్లో ఇరుక్కుంటే మాత్రం కోర్టుల్లో మా మీద కేసులు ఎత్తేయాలంటూ.. క్వాష్ పిటిషన్లు వేస్తుంటారు. న్యాయస్థానాల్లో లీగల్‌గా పోరాటం చేయలేని వీళ్లు.. ప్రభుత్వం మీద, జగన్‌గారి మీద బురదజల్లే ప్రయత్నాలకు పాల్పడుతున్నారు. వీరి అనైతిక చర్యలన్నింటినీ ప్రజలు దగ్గరగా గమనిస్తూనే ఉన్నారు.

**హైదరాబాద్ వాసులకు ఆంధ్రలో పెత్తనమేంటి..?**

చంద్రబాబు, లోకేశ్, పవన్‌కళ్యాణ్ ఉండేదేమో హైదరాబాద్‌లో .. వారు రాజకీయాలు చేయడానికి, అధికారం కోసం ఆంధ్రరాష్ట్రం కావాలంట. అసలు, ఏ అర్హతతో మీరు ఇక్కడ ప్రజల్ని ఓట్లు అడుగుతున్నారో సమాధానం చెప్పండి..? 2014 ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడిగా పోటీచేసి పొత్తుతో అధికారంలోకొచ్చి ఏం వెలగబెట్టారు.?. మీరంతా కలిసి ప్రజాధనం దోచుకుని, ఇప్పుడు సాక్ష్యాధారాలతో దొరికి దొంగలా జైలుపాలయిందేగాక.. మళ్లీ మేము కలిసివస్తాం.. దీవించండి.. ఆశీర్వదించండి అంటారా.. ఈసారి మీరిద్దరూ ప్రజల ముందుకెళ్తే వాళ్లు మీ ముఖాలపై ఉమ్మేయడమే తరువాయిగా ఉంటుందని గుర్తుపెట్టుకోండి. మీరు ఇద్దరుగా గాకుండా ముగ్గురు, నలుగురుగా వచ్చి ఎన్నికల్లో నిలబడి ప్రజల ముందు పొర్లుదండాలు బెట్టినా మీకు ఓటమే తప్ప గెలుపు రాతలేదని హెచ్చరిస్తున్నాను.

**పేదల దేవుడు జగన్**

టీడీపీ అధినేత చంద్రబాబు జైల్లో రిమాండ్ ఖైదీగా దాదాపు 40 రోజుల పాటు ఉంటే, రాష్ట్రంలోని ఏ ఒక్కరూ పెద్దగా పట్టించుకోవడంలేదంటే.. ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం వదిలిపోయిందనే భావనలో ప్రజలున్నారని చెప్పాలి. అదే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారికి ఎక్కడికి వెళ్లినా ప్రజలు నీరాజనాలు పలుకుతూ ఆదరిస్తున్నారు. అంటే, పేదల పక్షాన నిలిచిన దేవుడిగా ఆయన్ను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల్లోని పేదవర్గాలు ఆదరిస్తున్నారు. ప్రభుత్వం తరఫున ఆయన ఆయా వర్గాలను అక్కునజేర్చుకుని నవరత్నాల పథకాల రూపంలో సంక్షేమాన్ని అందిస్తున్న పెద్దదిక్కుగా నిలబడ్డారు. కనుకే, మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా రావాలని ఆయా వర్గాల అక్కచెల్లెమ్మలతో పాటు సోదరులంతా ఎదురు చూస్తున్నారు.

**రావాలి జగన్.. కావాలి జగన్..**

అవినీతి, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న జగనన్న వద్దనుకునేది. టీడీపీ,జనసేన నాయకులు మాత్రమే. ప్రజలంతా మళ్లీ మా ముఖ్యమంత్రి జగనన్నే అంటున్నారు. పేద పిల్లలు గొప్పగా చదువుకోవాలని, విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలు తెచ్చి ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టిన మహానుభావుడు మా జగన్‌గారు. అదేవిధంగా డీబీటీ ద్వారా పేద అక్కచెల్లెమ్మల ఖాతాల్లో ఇప్పటికే రూ.2.37 లక్షల కోట్లు జమ చేసిన సంక్షేమసారథి మా జగన్‌గారు. మరి, గతంలో కూడా, చంద్రబాబు హయాంలో కూడా ఇదే రాష్ట్ర బడ్జెట్ ఉంటే, అప్పుడు పేదలకు ఈ రకమైన లబ్ధి ఎందుకు అందించలేకపోయారు..? అని నిలదీస్తున్నాం. దీనికి టీడీపీ నేతలు సమాధానం చెప్పాలి. రాష్ట్రంలో 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల స్థలాల్ని పంపిణీ చేయడంతో పాటు 22 లక్షల ఇళ్ల నిర్మాణంతో, ఏకంగా జగనన్న ఊళ్లు ఏర్పడ్డాయి. అందుకే, ప్రతీ గడపగడపనా జగనన్న చిత్రపటానికి పాలాభిషేకాలు జరిగాయి. మళ్లీ మా జగనన్నే ముఖ్యమంత్రి అనే నినాదం ఇంటింటా వినిపిస్తుంది.

**రాబోయే 20 ఏళ్లూ సీఎంగా జగనన్నే**

భవిష్యత్తే లేని వాళ్ళు.. భవిష్యత్తు పేరుతో కలలుగంటూ మేం అధికారంలోకి వస్తాం.. కోస్తాం.. తీస్తాం.. అంటూ మాటలు పేలే టీడీపీ నేతలకు నేనొక హెచ్చరిక చేస్తున్నాను. మీ భవిష్యత్తుకు గ్యారంటీ కాలం ముగిసిపోయింది. 2024 తర్వాత మీరంతా సొరకాయలు, బీరకాయలు కోసుకుని అమ్ముకోవడమే జీవించమని.. మీ భవిష్యత్తును ప్రజలు రాసిపెట్టి ఉంచారు. 2024 తర్వాత టీడీపీ-జనసేన రాజకీయంగా కనుమరుగు అవడం ఖాయం. అసలైన భవిష్యత్తుకు గ్యారంటీ ఏమంటే, రాబోయే 20 ఏళ్లూ మా జగనన్నే ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇదే శిలాశాసనంగా ప్రజల హృదయాల్లో లిఖించి పెట్టుకున్నారని మంత్రి శ్రీ జోగి రమేష్ స్పష్టంచేశారు.

# ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్

● అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 28 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ లో పాల్గొని వారికి దిశానిర్దేశం చేసిన రాష్ట్ర హోం శాఖామాత్యులు తానేటి వనిత, డిజిపి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి



**రాజధాని వార్తలు, అనంతపురం:** హోంశాఖ & విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు తానేటి వనిత మాట్లాడుతూ..ఈ రోజు మీ జీవితంలో ఒక ముఖ్యమైన రోజు మీరు పోలీస్ శాఖలోకి DSPలుగా ప్రవేశేంచబోతున్నారు. ఇది చాలా గౌరవప్రదమైన ఉద్యోగం.మన పోలీసు వ్యవస్థలో డీఎస్పీలు అత్యంత కీలకం. కేసుల విచారణ నుండి శాంతి భద్రతల పరిరక్షణ వరకు చాలాడీఎస్సీలది అత్యంత కీలకమైన బాధ్యత నిర్వహించాల్సి ఉంటుంది. ఒక వైపు ఉన్నతాధికారుల నిర్ణయాలను అమలు చేస్తూమరో వైపు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది చేత సమర్థవంతంగా పనిచేయించాల్సిన బాధ్యత డీఎస్పీలపైన ఉంటుంది. అలాంటి కీలకమైన డీఎస్పీలుగా విధుల్లో చేరుతున్న మీరంతా మన రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ ప్రథమ కర్తవ్యంగాపనిచేయాలని కోరుతున్నాను.

**మీరంతా...ఏ ప్రాంతంలో** పనిచేసినా...ఆదర్శమైన అధికారులుగా పేరు తెచ్చుకునేలా పనిచేస్తారని నమ్ముతున్నాను. ఈ ఉ ద్యోగంలో చేరడానికి ఎంతో కష్టపడ్డారు. ఇప్పుడు మీరు మీడ్యూటీని నిజాయితీగా, సమర్థవంతంగా నిర్వర్తించడం తో పాటు ప్రజలకు నిష్పక్షపాతంతో కూడిన సేవలను అందించాలి. డీఎస్పీ అంటే...డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్...గా అందరం పిలుస్తాం..కానీ మీరు మీ పనితీరుతో డీఎస్పీ అంటే....డెడికేటెడ్ సక్సెస్ ఫుల్ పోలీస్ గా,డైనమిక్ అండ్ సెన్సిబుల్ పోలీస్ గా పేరు తెచ్చుకోవాలి.

ఏ ప్రాంతంలో ఎన్నాళ్లు పనిచేస్తారన్నది కాదు...అక్కడ పనిచేసి బదిలీ అయి వెళ్లిన తరువాత కూడా ఎన్నాళ్లయినా కూడా మిమ్మల్ని మర్చిపోనంత మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని కోరుతున్నాను. ఈరోజు మన ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థ దేశానికే అనేక విషయాల్లో ఆదర్శంగా నిలిచింది. అలాంటి పోలీస్ శాఖలో బాధ్యతలు చేపడుతున్న మీరు...మీ బాధ్యతగా ఆ కీర్తి మరింత పెరిగేలా పనిచేయాలని కోరుతున్నాను. ఆంధ్రపోలీస్ అంటే...ఈ దేశంలోనే ఓ ప్రత్యేకమైన బ్రాండ్ ఇమేజ్ ఉంది.ఆ బ్రాండ్ ఇమేజ్ ని...పెంచేందుకు మీ వంతు కృషి మీరు మొదటి రోజు నుండే చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా ప్రజల్లో తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని రెట్టింపు చేసేలా పనిచేయాలని కోరుతున్నాను. మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లా అండ్ ఆర్డర్ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తోంది. మన రాష్ట్రంలో ఎటువంటి మత ఘర్షణలు కానీ, ప్రాంతీయ వైషమ్యాలు కానీ, కులాల మధ్య ఘర్షణలు కానీ, సరిహద్దు తీవ్రవాద చర్యలు కానీ జరగకుండా చాలా పటిష్టంగా మన ముఖ్యమంత్రి మార్గనిర్దేశంలో పోలీస్ శాఖ పనిచేస్తోంది. ఇదంతా డీజీపీ నుండి మొదలుకొని క్షేత్రస్థాయి అధికారి వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయడం వల్లనే సాధ్యం అయ్యిందని హోంమంత్రిగా ఈ వేదిక నుండి గర్వంగా చెప్పగలను.

నేడు సమాజంలో మార్పులు ఎంత వేగంగా వస్తున్నాయో...నేరాలు కూడా అలానే అంతే వేగంగా రూపాంతరం చెందుతున్నాయి. కానీ మన ఆంధ్రప్రదేశ్ పోలీస్శాఖలోఅతకు రెట్టింపు స్థాయిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ సమూలమైన మార్పులతో నేరాలను నియంత్రిస్తూ ప్రజలకు మంచి సేవలందిస్తున్నారు.నేరాలను అరికట్టడానికి, చట్టాలను అమలుచేయడలో మన పోలీసు శాఖ చాలా ప్రగతిసాదించింది.దేశంలోనే ఎక్కడ లేని విధంగా తొలిసారిగా మహిళల భద్రత, రక్షణ కోసం మహిళల పట్ల జరుగుతున్న నేరాలను నియంత్రించేందుకు మన ముఖ్యమంత్రిగారు దిశ పోలీస్ స్టేషన్లు, దిశ యాప్, ప్రత్యేక కోర్టులు వంటివి తీసుకొచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా దిశ యాప్ డౌన్లోడ్ చేసుకున్న వారి సంఖ్య1.43 కోట్లు, దిశ కాల్స్ 10.58 లక్షలు, కాల్స్ ఆధారంగా సేవలు అందించి నమోదు చేసిన FIR లు 2,923... పోలీసులల సేవలు, సహాయం పొందినవారు 30,500 మంది... ఇవేకాకుండా జీరో ఎఫ్ ఐ ఆర్, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తున్నారు. కేసుల దర్యాప్తులోకీలకమైన మూల స్తంభాలైన ఫోరెన్సిక్, మెడికల్, ప్రాసిక్యూషన్, ట్రైల్, ప్రత్యేక న్యాయస్థానాల అవసరాన్ని గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంది.

నూతనంగా రాష్ట్ర వ్యాప్తంగా ఫోరెన్సిక్ సైంటిఫిక్అసిస్టెంట్లునియమించడం జరిగింది. ఈనియామకాలద్వారా వేగంగా కేసుల దర్యాప్తుజరపడంతో పాటు సాధ్యమైనంత తొందరగా ఫోరెన్సిక్ నివేదికలు, %ణచీూ% రిపోర్ట్ , నిర్ణీత సమయంలో పోస్టార్టం, అన్ని రకాల మెడికల్ రిపోర్ట్స్ మనపోలీస్శాఖపొందగలుగుతోంది. దర్యాప్తు పూర్తిచేసి నిర్ణితసమయంలో న్యాయస్తానల్లోఛార్జీట్దాఖలుచేయడం ద్వార నేరస్తులను ఖఠినOగా శిక్షించేందుకు ఎంతగానో ఉ పయోగపడుతుంది.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వసతులతోకూడిన దిశపోలీస్టేషన్ లప్రారంభించడంతోమహిళలకు, చిన్నారులకు బరోసాకల్పిస్తూ మెరుగైనసేవలనుఅందిస్తోందిమన ఆంధ్రప్రదేశ్పోలీస్శాఖ. ఇప్పటికేదిశ మొబైల్ అప్లికేషన్, దిశ SOS, ప్రత్యేక న్యాయస్థానాలు, DNA LABS, సైబర్ లాబ్స్ అద్భుతంగా పనిచేస్తున్నాయి. దిశ పోలీస్ స్టేషన్ లో డియస్పి స్థాయి నుండి కానిస్టేబుల్వరకు మహిళలకోసం ప్రత్యేకంగా సిబ్బంది, ప్రాథమిక చికిత్స కోసం వైద్యులు, దిశ సెంటర్స్, దిశ పెట్రోలింగ్, దిశ ఫోరెన్సిక్ మొబైల్ వాహనం, ప్రతి పోలీస్ స్టేషన్ లో దిశసైబర్నిపుణులనుఅందుబాటులోనికి తీసుకురావడం జరిగింది.

ఇలాంటి చర్యలు తీసుకోవడం, పోలీస్ శాఖని మన ముఖ్యమంత్రి ఆధునీకరించడంతో మహిళలపైజరుగుతున్ననేరాల పైనమోదైనకేసుల్లో 93.7% వారం రోజుల్లోనే ఛార్జ్ షీట్ దాఖలు చేసి నిందితులకు న్యాయస్థానం లోశిక్షలు విధించడంతో భాదితులకు సత్వరన్యాయంలభిస్తుంది.ఈ ఫలితాలు సాధించడానికి ప్రధాన కారణం మన పోలీస్ శాఖ, పోలీసుల అకింతభావం, చిత్తశుద్ధి, సమర్థత, నిజాయితీ.లేదంటే...ఇంత మంచి ఫలితాలు సాధించలేం...ఈరోజు డిఎస్పీలు గా బాధ్యతలు చేపట్టే మీరు కూడా ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పనిచేయాలని కోరుతున్నాను

ఆంధ్ర ప్రదేశ్ లో మహిళల భద్రత , రక్షణకు పెద్దపీట వేస్తూ అనుక్షణం వారికి తోడునీడగా అన్నివేళలా అందుబాటులో ఉండేందుకు పోలీస్శాఖప్రతినిధిగా ఉండి, పోలీస్ సేవలను ప్రతి గ్రామంలోని మారుమూల ఇంటికి సైతం అందించేందుకు అనుగుణంగా గ్రామ,వార్డ్ సచివాలయల్లోని 15000 మేంది మహిళ సంరక్షణకార్యదర్శులుగా మహిళా పోలీస్లుగా గుర్తిస్తూ వారి సేవలను వినియోగించుకుంటుంది. ఈ రోజు శిక్షణ పూర్తి చేసుకున్న DSP లందరికి నాసందేశం ఏమిటంటే, మీరు ప్రజలకు మంచి సేవలందించాలి, అన్ని వేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. మీరు ఈ ఉద్యోగంలో ప్రజలకు మంచి సేవలను అందిస్తూ వారి అభిమానాన్ని, నమ్మకాన్ని పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

● రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి IPS మాట్లాడుతూ....

● ఇక్కడ నేర్చుకున్నదానికి క్షేత్ర స్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉంటాయి.

● అందర్నీ సమానంగా చూస్తూ విచక్షణతో మెలగాలి. ఇగోయిజం దరిదాపుల్లో ఉ ండకూడదు.

● అన్ని వర్గాలు ప్రజలతో సత్సంబంధాలు కల్గి ఉండి అందర్నీ సమన్వయ పరుచుకుని చట్టపరంగా ముందుకెళ్లాలి.

● మన ప్రవర్తన సరిగా లేకపోతే ప్రభుత్వం, పోలీసుశాఖ, కుటుంబాలకు చెడ్డ పేరు వస్తుందని గుర్తుంచుకోవాలి.

● ఏ ఒక్కరి నుంచీ కూడా వ్యవస్థ ఇబ్బంది పడకూడదు... ఒత్తిడికి లోనుకాకుండా సాఫీగా, పారదర్శకంగా పని చేయాలి.

● ఎవరైనా బాధితులు న్యాయం కోసం మన వద్దకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి సకాలంలో చర్యలు ఉండాలి.

● ఎట్టి పరిస్థితుల్లో జాప్యం ఉండకూడదు. మహిళల సమస్యలలో కూడా వెంటనే చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యం ఉండకూడదు.

● మన ప్రవర్తన బాగుండాలి. పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రజల మానసిక ఆలోచనలకు అనుగుణంగా చట్టపరంగా వ్యవహరించాలి.

● పోలీసుల మెరుగైన పనితీరుకు ఉదాహరణ ఇటీవల ఏలూరులో అమ్మాయిపై యాసిడ్ దాడి జరిగింది. తక్షణమే స్పందించి ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలను కాపాడేందుకు అన్నీ ప్రయత్నాలు చేశాము కానీ దురదృష్టవశాత్తుఆ అమ్మాయి చనిపోయింది.కానీ ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు కేవలంనిందితులకు మూడున్నర నెలల కాలంలోనేముగ్గురు నిందితులకు 20 సంవత్సరాల వరకు జైలు శిక్షలు పడేలా కృషి చేశాం. అమ్మాయి కుటుంబానికి పరిహారాన్ని కూడా అందించాము.

● రాష్ట్రంలో గత ఏడాది 122 కీలక కేసుల దర్యాప్తుల పర్యవేక్షణను జిల్లాల ఎస్పీలకు అప్పగించాం. ఈ కేసులన్నింటిలోను శిక్షలు పడటం ముదావహం. ఈ సంవత్సరం కూడా ఎస్పీలకు ఒక్కొకరికి 50 కేసులను అప్పగించగా ఇప్పటికే 30 వరకు కేసుల్లో తీవ్ర శిక్షలుపడ్డాయి.

● మహిళల భద్రత కోసం దిశ యాప్ , అవినీతిని నిరోధక అప్లికేషన్ లు ఉన్నాయి. వాటిని విజయవంతంగా నిర్వహించాలి. దిశయాప్ లో ఇప్పటికే 1.24 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.

● రాష్ట్ర పోలీసు శాఖ భారీగా టెక్నాలజీని వినియోగిస్తోంది. టెక్నాలజీ వినియోగంలో ముందు స్థాయిలో ఉంచుతున్నాం. ఫలితాలు కూడా అలానే వస్తున్నాయి.

● సోషల్ మీడియా పోకడలను నియంత్రించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేశాం. అదే తరహానే జిల్లాలో కూడా ప్రత్యేక టీంలను సిద్ధం చేశాం.

● సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిపెట్టాం. లోన్ యాప్ లు, జాబ్ ఫ్రాడ్స్ లపై నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.

● గంజాయి నియంత్రణకు గట్టి చర్యలు తీసుకున్నాం. ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దుల్లో కూడా ప్రత్యేక నిఘా వేశాం.

● కష్టపడి పని చేయాలి. పోలీసులకు సంబంధించిన ప్రతీ రికార్డు పట్ల అవగాహన కల్గి ఉండాలి. గ్రేవ్ కేసుల దర్యాప్తుల్లో నైపుణ్యం సాధించాలి.

● శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనపరిచిన ప్రొబేషనరీ డీఎస్పీలకు రాష్ట్ర హోంశాఖామాత్యుల చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు.

● ఈ కార్యక్రమంలో అనంతపురం పిటిసి ప్రిన్సిపాల్ & ఐజీపి వెంకట్రామిరెడ్డి IPS , వైస్ ప్రిన్సిపాల్ గీతాదేవి IPS , అనంతపురం ఉమ్మడి జిల్లాల ఎస్పీలు కేకేఎన్ అన్బురాజన్ IPS , ఎస్పీ మాధవరెడ్డి IPS , తాడిపత్రి బెటాలియన్ కమాండెంట్ గంగాధర్ రావు IPS, అనంతపురం ఎంపి తలారి రంగయ్య , అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జడ్పీ ఛేర్మన్ బోయ గిరిజమ్మ , నగర మేయర్ వసీం, రిటైర్డ్ ఐజి శ్రీ సూర్యప్రకాష్, అదనపు ఎస్పీలు జె.మల్లికార్జునవర్మ, ఆర్ విజయభాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, డీఎస్పీలు అల్లాబకాష్, హరినాథ్ రెడ్డి, శ్రీనివాసులు, నాగభూషణ, దేవదాస్, బి.శ్రీనివాసులు, సీఎం గంగయ్య, నరసింగప్ప, పలువురు సి.ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, ప్రొబేషనరీ డీఎస్పీల కుటుంబ సభ్యులు,

## రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు

నెల్లూరు: తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు నెల్లూరు నగరంలోని తన నివాసం నందు జరిగిన "మనం చేద్దాం జగనాసుర దహనం" కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు.

నాడు అధర్మం పై ధర్మం సాధించిన విజయమే మహిషాసుర మర్దనం, నేడు రాష్ట్రంలో అధర్మ పాలన తో, నియంతృత్వం తో వ్యవహరిస్తున్న జగనాసురుడు కు సైతం పతనం తప్పదు.

అమలు కాని హామీలతో మోసగించిన జగన్ రెడ్డి కి మహిళలు బుద్ధి చెప్పాలి. ప్రతి మహిళ ఆది శక్తి గా మారాలి. నిజాన్ని గెలిపించాలి.

కార్యక్రమం లో భాగంగా సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నాయకులు నినాదాలు చేశారు.

RAJADHANIVARTALU.COM

## టిడిపి రావాలంటూ నినాదాలు

వెంకటపురం: జగనాసుర దహనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

-టిడిపి నేతలతో కలిసి వెంకటపురంలో కార్యక్రమం

-సైకో పోవాలి, జగణాసుర అని పేపర్ల మీద రాసి దహనం

-సైకో పోవాలి టిడిపి రావాలంటూ నినాదాలు

-నరకాసుర సంహారం జరిగిన రోజున జగనాసుర దహనం చేసాం.. పరిటాల సునీత పరిటాల శ్రీరామ్

-సైకో పాలన పోయి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే ఈ కార్యక్రమం

-ఏడాదిలోపు జగనాసుర సంహారం జరగాలి.. టిడిపి అధికారంలోకి రావాలి

-అందుకే రాష్ట్రమంతా దుర్గామాతకు ప్రార్థనలు చేశారు

-అమ్మవారి దయతో చంద్రబాబు త్వరలో ముఖ్యమంత్రి అవుతారు

-తెలుగుదేశం పార్టీ అధినేత, శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, హైదరాబాద్, డా॥ ఏ ఎస్ రావు నగర్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు విజయ దశమి పర్వదినాన "జగనాసుర దహనం" పేరిట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

-సైకో జగన్ రాక్షస పాలన పోవాలి.. చంద్రన్న రామ రాజ్యం రావాలి అంటూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలమేరకు సైకో పోవాలి సైకిల్ రావాలి,లిసైకో పోవాలి,జగనాసురుడు,భూ బకాసురుడు, ఇసుకాసురుడు,మధ్య మాసురుడు, గంజాయి కాసురుడు, దళిత ద్రోహి, రైతు ద్రోహి, మహిళా ద్రోహి, బీ.సి ద్రోహి, రాష్ట్ర ద్రోహి అని నినాదాలతో అనంతపురం లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు గారి స్వగృహం నందు నినాదాలు ఇస్తూ జగన్ దిష్టి బొమ్మను దగ్నం చేయండి జరిగింది.

◆ పెనుకొండలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి సవితమ్మ ఆధ్వర్యంలో జగనాసుర దహన కార్యక్రమం.

◆అడ్డుకున్న పోలీసులు స్టేషన్ కు తరలింపు

◆ పోలీసులకు టిడిపి నాయకులు మధ్య వాగ్వాదం

◆ టిడిపి నేత సవితమ్మను స్టేషన్ కు తరలించే క్రమంలో దుస్తులు చిరిగిన వైనం

◆పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సవితమ్మ

పెనుకొండ పట్టణ కేంద్రంలో సైకో పోవాలి అంటూ సైకో ముఖ్యమంత్రి ఫోటోలను దహనం చేసిన సవితమ్మ వెంకటేశ్వర రావు టీడీపీ నాయకులు కార్యకర్తలు....

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోదు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237;
Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan